నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

ఆదివారం 17, మార్చి 2024 పేజీలు: 04




# మైనర్‌పై అఘాయిత్యం?

## విద్యార్థి సంఘం ముసుగులో నమ్మించి మోసం చేసిన వైనం..

- అమాయక తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి డీల్ కుదించుకుండు?
- మైనర్ బాలికలపై ఇలాంటి సంఘటనలు మరెన్నో?
- మా దృష్టికి ఎలాంటి ఫిర్యాదు రాలేదు: ఎస్సై రాములు



ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్) -చారగొండ వెంకటేష్ మార్చి 16:

మైనర్ బాలికపై ఓ యువకుడు విద్యార్థి సంఘాల ముసుగులో మాయ మాటలు చెప్పి నమ్మించి కాటేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలంలో ఓ గ్రామానికి చెందిన మైనర్ బాలికపై మిగతా 2లో..



# అక్రమ అరెస్టులపై నిరసన




మిర్యాలగూడ (నేటి ఫోకస్‌న్యూస్) -మార్చి 16:

మిర్యాలగూడ పట్టణం ఎన్టీఆర్ మున్సిపల్ కాంప్లెక్స్ నందు తెలంగాణ రాష్ట్ర జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, యం.యల్.సి కల్వకుంట్ల కవిత ని ఈ.డి అక్రమంగా అరెస్టు చేయటం జరిగింది. బి.ఆర్.యస్ పార్టీ అధినేత మరియు తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ. కె.సి.ఆర్ మరియు బి.ఆర్.యస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ. కేటీఆర్ పిలుపు మేరకు.. మిగతా 2లో..

# ఉచిత మెగా హెల్త్ క్యాంప్‌ని ప్రారంభించిన ఇన్‌ఛార్జి ఝూన్సీ రాజేందర్ రెడ్డి





పాలకుర్తి, (నేటి ఫోకస్‌న్యూస్) -మార్చి 16:

పట్టణ కేంద్రంలోని స్థానిక ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో స్వస్తవ క్యాన్సర్ కేర్ వారి ఆధ్వర్యంలో తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం (టీడీఫ్) ప్రగతి వెల్ఫేర్ సొసైటీ వారి సహకారంతో పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి,ఇంచార్జి ఝూన్సీ రాజేందర్ రెడ్డిల సమక్షంలో స్వస్తవ క్యాన్సర్ కేర్ వారు సంపూర్ణ క్యాన్సర్ అవగాహన పరీక్ష శిబిరం నిర్వహించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ అనుమాండ్ల ఝూన్సీ రాజేందర్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇన్చార్జ్ ఝూన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ అమెరికాలో విలువైన వ్యాపారాలు విలువైన సమయాన్ని వదులుకొని పేద ప్రజలకు సేవ చేసేందుకు రాజకీయాలలోకి వచ్చామన్నారు.పాలకుర్తి ప్రజలు మమ్మల్ని ఆశీర్వదించి గెలిపించి మరింత సేవ చేసే భాగ్యాన్ని కల్పించారన్నారు. మా మీద పెట్టుకున్న వారి ఆశలను వమ్ము చేయకుండా బడుగు బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు మిగతా 2లో..



# మైనర్‌పై అఘాయిత్యం?

(మొదటి పేజీ తరువాయి..)

విద్యార్థి సంఘం పేరుతో పనిచేస్తున్న అమ్రాబాద్ మండలం మన్ననూర్ గ్రామానికి చెందిన ఒక యువకుడు అఘాయిత్యానికి పాల్పడిన ఘటన చోటుచేసుకుంది. ఇంటర్మీడియట్ చదువుతున్న మైనర్ బాలిక పై ఆ యువకుడు విద్యార్థి సంఘం ముసుగులో పరిచయం చేసుకొని, ఆ విద్యార్థినికి మాయమాటలు చెప్పి వసపరుచుకొని ఆ బాలికపై గత వారం రోజుల క్రితం హత్యాచారంకు పాల్పడినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి? ఈ విషయం తెలుసుకున్న విద్యార్థి సంఘం, అనుబంధ సంఘాల నాయకులు... గుట్టు చప్పుడు కాకుండా సంగం పరువు, ప్రతిష్టపాలు పోతాయనే ఉద్దేశంతో ముందస్తుగా అభం శుభం తెలియని బాధిత బాలిక కుటుంబ సభ్యులతో మాట మంతనాలు చేసి వారి అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని కొంత కాసులు ముట్టచెప్పి చేతులు దులుపుకున్నట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. మైనర్ బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన యువకుడిని చట్ట పరంగా కఠినంగా శిక్షించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. నియోజకవర్గ ప్రజలు మైనర్ బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించి, ఫోక్స్ కేసు నమోదు చేసినట్లయితే ఇలాంటి సంఘటనలు మరోసారి పునరావృతం కాకుండా ఉంటాయని మండల ప్రజలు అంటున్నారు. విద్యార్థి సంఘాల ముసుగులో ఉన్న పోకిరి యువతకు బుద్ధి చెప్పడంతో పాటు.. దుర్బుద్ధితో ఉన్న యువతకు గుణపాఠం చెప్పే విధంగా పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని మండల ప్రజలు కోరుతున్నారు. విద్యార్థి సంఘాల ముసుగులో నాలుగో కంటికి తెలియకుండా మైనర్ బాలికలను పొట్టన పెట్టుకుంటున్న వారిపై ప్రత్యేక దృష్టి సారించవలసిన బాధ్యత పోలీసులపై ఎంతైనా ఉందని మండల ప్రజలు అంటున్నారు. ఇలాంటి సంఘటనలు మొత్తం కాకుండా పోలీసులు నిఘా ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. మైనర్ బాలిక అత్యాయత్నంపై పూర్తిస్థాయిలో సంబంధిత పోలీస్ శాఖ దర్యాప్తు చేపట్టి శిక్షారులైన యువకుడికి కఠినంగా శిక్షించవలసిన బాధ్యత ఎంతైనా ఉందని పట్టణ,మండల పరిధిలో కోరుతున్నారు.

**మైనర్ బాలిక అత్యాయత్నంపై మా దగ్గరికి ఎలాంటి ఫిర్యాదు రాలేదు..**

అచ్చంపేట ఎస్సై రాములును వివరణ కోరగా.. గత వారం రోజుల క్రితం అచ్చంపేట మండల పరిధిలోని మైనర్ బాలిక పై విద్యార్థి సంఘాల యువకుడు అత్యాయత్నానికి పాల్పడిన సంఘటన ఇంతవరకు మా దృష్టికి ఎలాంటి ఫిర్యాదు రాలేదని అచ్చంపేట ఎస్సై రాములు శనివారం నేటి ఫోకస్ న్యూస్ తో వివరణ ఇచ్చాడు. మహిళలపై అఘాయిత్యానికి పాల్పడితే ఎంతటి వారి పైన కఠిన శిక్ష తప్పదని తెలిపారు. మా దృష్టికి ఫిర్యాదు వస్తే అట్టి విషయంపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేపట్టి యువకుడిపై ఫోక్స్ చట్టం కింద కేసు నమోదు చేస్తామన్నారు.

## అక్రమ అరెస్టులపై
# నిరసన

(మొదటి పేజీ తరువాయి..)

మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే శ్రీ నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణం సాగర్ రోడ్డు పై ఓవర్ బ్రిడ్జి దగ్గర నుంచి బి.అర్.యస్ పార్టీ శ్రేణులు భారీ ర్యాలీగా బయలుదేరి మున్సి పల్ కాంప్లెక్స్ వద్ద నిరసన ధర్నా నిర్వహించారు. యం.యల్.సీ కల్వకుంట్ల కవిత అక్రమ అరెస్టులు ఖండిస్తున్నాం అని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూన్నం అని నినాదాలతో హోరెత్తించారు. మాజీ శాసనసభ్యులు శ్రీ. నల్లమోతు భాస్కర్ రావు మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవితక్క ని ఈ.డి అక్రమ అరెస్టు చేయడాన్ని పూర్తి గా ఖండిస్తున్నాను అని తెలిపారు. ఈ.డి, సి.బి.ఐ అరెస్టులతో బి.ఆర్.ఎస్ పార్టీని, కె.సి.ఆర్ కుటుంబాన్ని భయపెట్టలేవు అని అదేవిధముగా ఉద్యమాల నుంచి పుట్టిన పార్టీ బి.ఆర్.ఎస్ పార్టీ, అరెస్టులకు, వేధింపులను తట్టుకోని నిలబడే పార్టీ బి.ఆర్.ఎస్ పార్టీ అని రెండు జాతీయ పార్టీలు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ పార్టీ విజయాన్ని ఆపలేవు అన్నారు. ఈ కార్యక్రమానికి డీ.సీ.ఎం.స్ చైర్మన్ దుర్గంపూడి నారాయణ రెడ్డి, జడ్పీ కో ఆప్షన్ మెంబర్ మోసిన్ అలీ, జిల్లా మాజీ రైతు బంధు అధ్యక్షులు చింతరెడ్డీ శ్రీనివాస రెడ్డి, ఏ.యం.సి మాజీ ఛైర్మన్ భైరం సంపత్ , మాజీ వైస్ చైర్మన్ కుందూరు వీర కోటి రెడ్డి, ఎం.పీ.పీ లు ధనావత్ బాలాజీ నాయక్, జడ్పీటీసీ అంగోతు లలిత హతిరం నాయక్, అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదయ్య యాదవ్, పాలుట్ల బాబ య్య, మాజీ ఎం.పీ.పీ పెలపొలు తిరుపతమ్మ, మహిళ విభాగం అధ్యక్షురాలు పెండ్యాల పద్మ, కార్యదర్శి కొడాటి రమా, పెరుమాళ్ రాఖీ, తాజా మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎం.పీ.టీ.సీలు, కౌన్సిలర్ల పాల్గొన్నారు.

## ఉచిత మెగా హెల్త్ క్యాంప్‌ని ప్రారంభించిన ఇన్‌ఛార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి..)

సాగుతున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దల సహకారంతో ఈ నియోజ కవర్గాన్ని ఆదర్శ వంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ ఉచిత మెగా హెల్త్ క్యాంప్ ఉదయం 10 గంటలకు ప్రారంభమై సాయంత్రం ఐదు గంటల ముగిసింది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ హరీష్ రాజ్, మండల వైద్యాధికారులు, ప్రజా ప్రతినిధులు, సంస్థ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.




## ఒకే గదిలో ఒకటి నుంచి 5వ తరగతులు..



మాడుగులపల్లి, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 16:

మాడుగులపల్లి మండలం బొమ్మకల్లు గ్రామంలో ఒకే గదిలో ఒకటో తరగతి నుంచి 5వ తరగతి వరకు పిల్లలు కు చదువు చెప్పడం జరుగుతుంది. పిల్లల తల్లిదండ్రులు ఈ రోజు బొమ్మకల్లు గ్రామం పాఠశాల ఆవరణలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో పిల్లల తల్లిదండ్రులు మాట్లాడుతూ బొమ్మకల్లు గ్రామంలోని ప్రాథమిక పాఠశాల నిర్మాణానికి 23 లక్షల మంజూరై గత ఆరు నెలలు అవుతుంది కానీ నిర్మాణం చేయడం లేదు పిల్లలకు చదువు చెప్పడానికి ఒకే గదిలో చదువు చెప్పడంతో పిల్లలకు చాలా ఇబ్బంది అవుతున్నా కూడా ప్రభుత్వ అధికారులు పట్టించుకోకపోవడం పలుమార్లు స్థానిక ఎమ్మెల్యేకి తెలియజేసిన కూడా విస్మరిస్తున్నారు అన్నారు. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు పట్టించుకోని మా గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలను నిర్మించాలని అన్నారు. ఈ నిర్మాణానికి కొంతమంది సహకారంతో 23 లక్షలు మంజూరు అయినప్పటికీ మా గ్రామంలో ఉన్న అధికార పార్టీ నాయకులు అడ్డుకుంటున్నారని చెప్పడం జరుగుతుంది. కాంట్రాక్టర్ మీరు ఎందుకు కట్టడం లేదని అడిగితే అధికార పార్టీ నాయకులు మాకు శంకుస్థాపన చేయడానికి టైం ఇవ్వడం లేదని చెప్తున్నారు. ఏది ఏమైనప్పటికీ మా గ్రామంలో తక్షణమే పాఠశాల నిర్మించాలి అని వారు అన్నారు ఈ కార్యక్రమంలో కొమ్ము కళ్యాణి, సర్దార్, సైదమ్మ, మాజీ వార్డ్ మెంబర్ కొమ్ము రజిని, కేశవ, అయిన లక్ష్మి, సైదమ్మ, సునీత, కతోజు జయమ్మ, బొమ్మ కంటి సైదమ్మ, రెడ్డిపాక కరుణమ్మ, బొమ్మ కంటి సరిత, తదితరులు పాల్గొన్నారు.

# సంకల్ప సిద్ధే విజయాలకు కేంద్ర బిందువు

### ప్రముఖ కవి, రచయిత, వ్యక్తిత్వ వికాస నిపుణులు అట్లూరి వెంకటరమణ



నేటి ఫోకస్ న్యూస్, ఖమ్మం రూరల్ -మార్చి 16:

**సమస్త విజయాలకు** మూల కేంద్రకం లక్ష్యాన్ని సంకల్పించుకోవటం అని ప్రముఖ కవి, రచయిత,వ్యక్తిత్వ వికాస నిపుణులు అట్లూరి వెంకటరమణ స్పష్టం చేశారు. శని వారం రాజేంద్ర నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు గాయత్రి అధ్యక్షతన పదవతరగతి విద్యార్థుల కోసం నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు అట్లూరి వెంకటరమణ పాల్గొన్నారు. విజేతల ప్రస్థానమంతా ఒక అడుగుతోనే ప్రారంభమవుతుందని మనస్సు ఆడించే ఆటలను నియంత్రించుకోవటం వల్లే సాధ్యమైందని అన్నారు. చదువు కోసం జరిగే ఈ పరీక్షలన్నీ పైచదువుల కోసమేనని, జీవితంలో గెలవాలంటే ఖచ్చితమైన లక్ష్యా లను నిర్దేశించుకుని వాటిని సాధించటం కోసం చేసే ప్రయాణమన్నారు. ప్రపంచ మేధావులంతా అనేక ఓటములను దాటి పాఠాలు నేర్చు కుని విశ్వ గమనాన్ని అద్భుతంగా మార్చి విశ్వ విజేతలుగా శాశ్వతత్వం పొందిన విధానాన్ని ,వారిని స్ఫూర్తిగా తీసుకుని భవిష్యత్ ను తీర్చిదిద్దుకోవాలని ప్రేరేపించారు. అన్నింటికీ మూలం సమయం యొక్క ఖచ్చితత్వం అంటూ ఎప్పటికీ తిరిగి తెచ్చుకోలేని కాలాన్ని ఎవరైతే సమర్థవంతంగా సద్వినియోగం చేసుకుంటారో వారే విజేతలన్నారు. ఇప్పటికే అనేక పరీక్షలు రాసిన విద్యార్థులు మరో పరీక్ష మాత్రమే రాయబోతున్నారని సానుకూల దృక్పథంతో ఉండి మంచి ఫలితాలతో ముగింపునివ్వాలని కోరారు. విద్యార్థులు తల్లిదండ్రులు,గురువుల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా అడుగులు వేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం డాక్టర్ యలమంచిలి రాధాకృష్ణ మూర్తి స్మారకార్థం వారి ఆత్మీయులు సుబ్బారావు కుటుంబ సభ్యులు విద్యార్థులకు ఎగ్జామ్ పాడ్స్,పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సోందు, సత్యన్నారాయణ, కిషోర్, శ్రీనివాసాచారి, రవి, మహిళా సంఘ బాధ్యులు నాగసులోచన తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి ప్రభుత్వానికి ప్రజలు తొందరలోనే బుద్ధి చెబుతారు




## కవిత అరెస్టుపై ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ లో నిరసనలు

**ఫోకస్ న్యూస్, కంటోన్మెంట్, ఓల్డ్ బోయిన్ పల్లి:** తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అక్రమ అరెస్టు చేయడానికి ఓల్డ్ బోయిన్ పల్లి బీఆర్ఎస్ నేతలు నిరసన వ్యక్తం చేశారు. ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ మాట్లాడుతూ... మోదీ ప్రభుత్వం బీఆర్ఎస్ పై కక్ష గట్టిందని, ఒక తెలంగాణ ఆడబిడ్డను ఇంత దుర్మార్గంగా అరెస్టు చేయడమేంటని బిజెపి ప్రభుత్వం పై ఫైర్ అయ్యారు. కవిత అరెస్టు అప్రజాస్వామికమన్నారు. మోదీ సర్కారుకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ హోరెత్తించారు. అరెస్టులకు భయపడేది లేదని ముద్దం నరసింహ యాదవ్ తేల్చిచెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రి జంగయ్య, మక్కల నర్సింగ్ రావు, ఏనుగుల తిరుపతి, ఇర్ఫాన్, మేకల హరినాథ్, బుర్రి యాదగిరి, మట్టి శ్రీనివాస్, తెలంగాణ ఉద్యమకారులు రాజు గౌడ్, చారి, రాజు ముదిరాజు, శ్రీనివాస్ రెడ్డి, పార్టీ కార్యకర్తలు, ఉద్యమకారులు, మహిళాలు తదితరులు పాల్గొన్నారు.



# చిలుక నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా ఎన్నికైన ములకలపల్లి రాజేష్ ముదిరాజు

**నన్ను ప్రోత్సహిస్తూ నాకు ఈ అవకాశం కల్పించిన ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు**

**నేటి ఫోకస్ న్యూస్, చిలకనగర్:** చిలుక నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ములకలపల్లి రాజేష్ ముదిరాజ్ ను డివిజన్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. నాకు అధ్యక్ష పదివి రావడానికి సహకరించినటువంటి అన్న నన్ను ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తున్న ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి కి ధన్యవాదాలు. అదేవిధంగా నిన్న మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని తీసుకోవడం జరిగింది.వారికి నా ప్రత్యేక ధన్యవాదములు డివిజన్ లో ప్రతి కార్యకర్తను అందరిని కలుపుకొని ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమం లో అందరి మమేకం చేసుకొని కార్యక్రమాలు చేస్తానని తెలియచేస్తున్న. రాబోయే ఎలక్షన్ లో పార్టీ అభ్యర్థి గెలుపు కొరకు అహోర్నిషాలు కృషి చేస్తానని



తెలియజేస్తున్న. ఈ కార్యక్రమం లో పార్టీ సీనియర్ నాయకులు మహిళా నాయకురాలు యూత్ నాయకులు పాల్గొన్నారు.

# భారత జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టుకు నిరసన

**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మ దగ్ధం**

**నేటి ఫోకస్ న్యూస్ ,మల్లాపూర్/** కాప్రాబీ భారత జాగృతి అధ్యక్షురాలు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అక్రమ అరెస్టు నిరసనగా కేంద్ర బిజెపి ప్రభుత్వ పక్షపాత మొండి వైఖరిని ఖండిస్తూ బిఆర్ఎస్ పార్టీ పిలుపుమేరకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి రాధిక ఎక్స్ రోడ్ మరియు మల్లాపూర్ శివ హోటల్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఐటీ ఈడి సిబిఐ లాంటి కేంద్ర ప్రభుత్వ సంస్థలతో ప్రతిపక్ష పార్టీలను భూస్థాపితం చేయాలనే దురుద్దేశంతో కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని వారు విమర్శించారు ఎమ్మెల్సీ కవితపై అక్రమ కేసులు ఎత్తి వేసేంతవరకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజాక్షేత్రంలో పోరాటం కొనసాగిస్తామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో శిరీష సోమశేఖర్ రెడ్డి, మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల



దేవేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, ఏఎస్ రావు నగర్ డివిజన్ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ సాయి టెక్నో స్కూల్ నందు ఘనంగా గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్స్









**మిర్యాలగూడ (నేటి ఫోకస్ న్యూస్) మార్చి 16 :** మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డు నందు శ్రీ సాయి టెక్నో స్కూల్ లో నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్స్ లో ముఖ్య అతిథిగా పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు గౌ,, శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి. పై తరగుతులకు ప్రమోట్ అయిన విద్యార్థులకు సర్టిఫికేట్స్ అందజేశారు. అలాగే పదవ తరగతి విద్యార్థుల హాల్ టికెట్స్ ఓపెన్ చేసి వారికి అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నా విజయంలో ప్రైవేట్ ఉపాధ్యాయుల పాత్ర కీలకం అని అన్నారు, అలాగే పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు పరీక్షలు బాగా రాసి మంచి మార్కులు సాధించాలని అన్నారు. వారి తో పాటు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులకు భయపడం




## బిజెపి ప్రభుత్వనికి ప్రజలే బుద్ధి చెప్తారు

**ఫోకస్ న్యూస్, కంటోన్మెంట్:** బిజెపి కేంద్ర ప్రభుత్వానికి కాబోయే పార్లమెంటు ఎన్నికలలో ప్రజలే బుద్ధి చెప్తారని, తెలంగాణ ఉద్యమకారుడు, బేవరేజేస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గజ్జల నాగేష్ అన్నారు. కల్వకుంట్ల కవిత అక్రమ అరెస్టుకు నిరసనగా కంటోన్మెంట్ నియోజకవర్గం డైమండ్ పాయింట్ చౌరస్తాలో గజ్జల నాగేష్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా గజ్జల నాగేష్ మాట్లాడుతూ... ఎన్నికలకు భయపడి అక్రమ అరెస్టులు చేసినంత మాత్రాన, భయపడేది లేదని తెల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రభు గుప్తా, రంగ రవీంద్ర గుప్తా, జంగిలి రాజు, మురళి యాదవ్, శ్యామ్, నగేష్ యాదవ్, శివ, యాదగిరి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టును ఖండిస్తూ బోనకల్ మండల కేంద్రంలో మోడీ దిష్టిబొమ్మ దగ్ధం



**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు మార్చి 16:** బోనకల్ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కూతురు ఎమ్మెల్సీ కవిత ను ఈడి అధికారులు అక్రమంగా అరెస్టు చేశారంటూ బోనకల్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు, మాజీ జడ్పిటిసి బానోతు కొండ, పార్టీ మండల కార్యదర్శి మోదుగు నాగేశ్వరరావు లు మాట్లాడుతూ... కావాలనే పార్లమెంటు ఎన్నికలవేళ బిజెపి పార్టీ బిఆర్ఎస్ పార్టీని దెబ్బతీయాలనే ఇలా కక్షపూరిత రాజకీయాలు చేస్తున్నారని వారు విమర్శించారు. ఇలాంటి అక్రమ అరెస్టులతో బిఆర్ఎస్ పార్టీని దెబ్బతీయాలని చూస్తే రాబోయే రోజుల్లో తగు గుణపాఠం చెప్పవలసి ఉంటుందని వారన్నారు. అక్రమ అరెస్టుకు గురైన కవితకు పార్టీ అండగా ఉంటుందని వారు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో.ఆ పార్టీ నాయకులు చల్ది ప్రసాద్, తేలూరి రమేష్, మోర్ల నరసింహారావు, నోముల వెంకటేశ్వరరావు, ధూప కృష్ణ, పండగ సీతారాములు, గోంగూర రమేష్, తదితర నాయకులు పార్టీ కార్యకర్తలు సానుభూతిపరులు పాల్గొన్నారు.

# రాజకీయ కక్ష సాధింపు చర్యలే ఈడీ దాడులు

## పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి



**నేటి ఫోకస్ న్యూస్ మల్కాజ్గిరి:** భారత రాష్ట్ర జాగృతి అధ్యక్షురాలు టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అక్రమ అరెస్టును నిరసిస్తూ మల్కాజ్గిరి బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మరియు మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో రాస్తారోకో ధర్నా చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐటి ఈడి సిబిఐ లాంటి కేంద్ర ప్రభుత్వ సంస్థలతో కలిసి బిజెపి ప్రభుత్వం చేస్తున్న అక్రమ అరెస్టులను ప్రతిపక్ష పార్టీలపై పక్షపాత ధోరణి యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ గమనిస్తున్నారని ఎమ్మెల్సీ కవిత పై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేసేంతవరకు ప్రజాక్షేత్రంలో ప్రజా పోరాటాలు చేస్తామని వారు ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

నేటి ఫోకస్ న్యూస్

ఆదివారం17, మార్చి 2024

## క్రిష్ణ పట్నం హెూటల్‌ని ప్రారంభించిన ఎమ్మెల్యే







**మిర్యాలగూడ (నేటి ఫోకస్ న్యూస్) మార్చి 16 :** మిర్యాలగూడ పట్టణంలోని క్రిష్ణా కాలనీ బైపాస్ రోడ్డు నందు నూతనంగా ఏర్పాటు చేసిన క్రిష్ణ పట్నం హెూటల్ ని ప్రారంభించిన మిర్యాలగూడ శాసనసభ్యులు గౌ,, శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బి.యల్.అర్ బ్రదర్స్ పాల్గొన్నారు

## ఈడి దాడులకు భయపడేది లేదు



### ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టును ఖండిస్తున్నాం

### నాచారం డివిజన్ అధ్యక్షుడు మేకల ముత్యంరెడ్డి

**నేటి ఫోకస్ న్యూస్, నాచారం:** ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టును నిర్వహిస్తూ నాచారం డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు మేకల ముత్యంరెడ్డి ఆధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నాయకులు మేడల మల్లికార్జున్ గౌడ్, అశ్వద్ధామ రెడ్డి, విటల్ యాదవ్ ,వేముల మారయ్య ,కోరపాక అంజి, కట్ట బుచ్చన్న గౌడ్, ఇస్లావత్ శ్రీనివాస్ నాయక్, శ్రీనివాస్ రెడ్డి, అశోక్, భూపాల్ రెడ్డి , దేవులపల్లి యాదగిరి, మహిళా నాయకురాలు కీర్తి రెడ్డి, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

## గర్భిణీ స్త్రీలకు, చిన్న పిల్లలకు, చిరు ధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం



**మాడుగులపల్లి (నేటి ఫోకస్ న్యూస్) మార్చి 16 :** మండలం లోని కొయ్యలపాడు, బొమ్మకల్ గ్రామంలో అంగన్వాడి కేంద్రంలలో శనివారం పోషణ పక్షం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిరుధాన్యాలు సంపూర్ణ ఆరోగ్యానికి నిత్యజీవితంలో వాడుకోవాలన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న "తొలిమెట్టు"కార్యక్రమం

### జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పరాకుశం రఘు నారాయణ



**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)మార్చి 16:** రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణా సంస్థ ఆధ్వర్యంలో పాఠశాలవిద్య పూర్తయ్యేనాటికి విద్యార్థులంతా ఆయా సబ్జెక్టుల్లో నిర్దేశించిన సామర్థ్యాలు, అభ్యసన ఫలితాలు సాధించాలని మొదటగా ప్రాథమిక స్థాయిలో గత విద్యా సంవత్సరం (2022 -23 ) ఆగష్టు 15న ప్రారంభించిన తొలిమెట్టు కార్యక్రమాన్ని విద్యాశాఖ ప్రకటించి అమలు చేస్తున్నది. ప్రణాళికాబద్ధమైన బోధనాభ్యసన ప్రక్రియల వల్లనే ఫలితాలు సాధించగలమని భావించిన విద్యాశాఖ అభ్యసన పుస్తకాల ప్రచురణలను సైతం చేపట్టి ప్రతి విద్యార్థికి ఉచితంగా అందించటం జరిగింది.ఇందులో భాగంగానే మాదిరి వార్షిక, పాఠ్య ,రోజువారీ పీరియడ్ ప్రణాళికలను సైతం రూపొందించినారు. అలాగే దీన్ని అమలు విధి విధానంపై నిరంతరం మానిటరింగ్ కార్యక్రమాన్ని కూడా క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగానే ప్రతిరోజు ఒక్కొక్క పీరియడ్ 90 నిమిషాలుగా, అదే సమయంలో మొదటి 45 నిమిషాలు ఉపాధ్యాయుని బోధన రెండవ 45 నిమిషాలు బోధించిన అంశాల ఆధారంగా విద్యార్థులు అభ్యాసం చేసే విధంగా అభ్యాస పుస్తకాలలో రాయించటం కోసమై అభ్యాస పుస్తకాలను సరఫరా చేసినారు. ఆ అభ్యాస పుస్తకాలతోనే విద్యార్థి యొక్క పాఠశాలలో నిత్యకృత్యం మొదలవుతుంది. ఇలా ఐదు రోజుల అనంతరం ఆరవ రోజు వారంతపు పరీక్ష నిర్వహించాలని కూడా సూచి%శీ%చినారు.ఇదే అభ్యాస పుస్తకాన్ని అనుసరిస్తూ ఉపాధ్యాయుని మార్గనిర్దేశంలో (వర్క్ బుక్స్ )విద్యార్థులు వ్రాసే విధంగా చూడటం ఇంతవరకు బాగానే ఉంది. కానీ, సామర్థ్యాల సాధన కొరకు ప్రిపేర్ చేసిన ప్రశ్నావళి మాత్రం విద్యార్థుల స్థాయికి మించి ఉండటంతో పాటు తప్పనిసరిగా ఏరోజుకారోజు అభ్యాస పుస్తకాలను పూర్తి చేయించే బాధ్యత నిర్వహణలో ఇటు ఉపాధ్యాయులకూ,అటు విద్యార్థులకూ కత్తిమీదిసామైందనేదే నా వాదం.ఇదే సిస్టాన్ని పైలట్ ప్రాజెక్టుగా మొదట ఒకటవ తరగతిలో ప్రారంభించి, అదే వరుస క్రమంలో రాబోయే విద్యాసంవత్సరాలలో ఒక్కో తరగతికి అప్ గ్రేడ్ చేస్తే ఆశించిన స్థాయిలో ఫలితాలు వచ్చేవి విద్యార్థులు కూడా అందుకు తగిన విధంగా తర్ఫీదు అయ్యేవారు. ఒకే సంవత్సరం అన్ని తరగతుల అభ్యాస పుస్తకాలను ప్రచురించడం వల్ల విద్యార్థుల అభ్యసన సామర్థ్య స్థాయి మించి ఉండటం కొంత ఉపాధ్యాయులకు మరీ ముఖ్యంగా విద్యార్థులకు గజిబిజిని కలిగిస్తున్నది. ప్రస్తుతం ఆయా విద్యార్థులు అభ్యాసాలు పూర్తి చేయడానికి ఉద్యుక్తులయ్యే క్రమంలో సూచనలిచ్చే వాక్య నిర్మాణంలోనూ (స్పష్టత లోపించటం) లోపాలు%శీ%డటంతో అవగాహనారాహిత్యానికి తావుండడమే కాకుండా,ఆ సూచన కింద ఒక ఉదాహరణ ఇచ్చే క్రమంలో కూడా అక్కడక్కడా తప్పిద%శీ% జరిగింది. ప్రధానంగా ప్రాథమిక స్థాయిలో సొంతంగా రాయడం స్వీయ రచన అనే సామర్థ్యాన్ని పెంచే క్రమంలో వారి స్థాయికి మించిన ప్రశ్నలు%శీ%డటం జరిగింది. ముఖ్యంగా విద్యార్థులు సొంత వాక్యాలు రాయడానికి ఇచ్చిన పదాల్లో చాలావరకు వారి స్థాయికి మించినవే ఉన్నాయి.5వ తరగతి అభ్యాస పుస్తకంలో ఉదాహరణ జాతీయాలు ఉపయోంచి సొంత వాక్యాలు రాయమనటం లాంటివి. వారి మేథస్సుకు మించి వున్నాయి. ప్రశ్నలడిగే విధానంలోనూ, ఆ ప్రశ్నల కూర్పులో సైతం అక్కడక్కడ లోపాలు కనిపిస్తున్నాయి. ఆ ప్రశ్నల్లో స్పష్టత లోపించిందనేదే నా భావన.కొన్నిచోట్ల ఇదే స్వీయ రచన సామర్థ్యాన్ని పెంచడానికి వేసిన ప్రశ్నలు (ఉదాహరణ ఐదో తరగతి 39వ పేజీ) వారి వయసుకు మించి భారంగా ఉన్నాయి. ఇందుకు ముగింపుగా చివరగా చెప్పేదేమంటే ,ఈ అభ్యాస పుస్తకాలు వినియోగిస్తూ రాసే విద్యార్థుల్లో ఆయా సబ్జెక్టుల్లో నైపుణ్యతను పెంచే బదులు రోజురోజుకూ చదువు అంటే భారమన్న శాశ్వత అభిప్రాయానికి వచ్చి,తెలియని భయానికి దగ్గరవుతున్నారనేది ఈ చర్చ ప్రధానోద్దేశ్యం. ఈ అభ్యాస పుస్తకాలు రాయించటంతో పాటుగా, ప్రతిరోజు ఉపాధ్యాయులుగా ప్రతిరోజూ వారి దైన%శీ%దిన పుస్తకం రాయడం, ఇద్దరు ఉండే పాఠశాలలో ప్రాథమిక స్థాయిలో ఇలాంటి 15 రకాల అభ్యాస పుస్తకాలను కేవలం ఇద్దరున్న పాఠశాలల్లోని ఉపాధ్యాయులు ప్రతి నిత్యం రాయించటంతో పాటుగా,పాఠశాల ఇతర కార్యక్రమాలవివరాలను అంతర్జాలం ద్వారా నిత్యం విద్యాశాఖకు సమాచారం ఇవ్వడమనే అదన పని నిర్వహించడం ద్వారా తలమునకలవుతున్నారు. మరీ ముఖ్యంగా చెప్పాలంటే ఈ తరహా బోధన ప్రాథమిక విద్యార్థులకు, ముఖ్యంగా ప్రాథమిక ఉపాధ్యాయులకు కొరకరాని కొయ్య అయిందనుటలో సందేహం లేదు. ఇది భారీ సంఖ్యలో ఉపాధ్యాయుల వ్యక్తిగత అభిప్రాయం.ప్రభుత్వ విద్యాశాఖ వచ్చే విద్యా సంవత్సరం నుండైనా కొంగొత్త మార్పుకు శ్రీకారం చుట్టాలని ఉపాధ్యాయులనేకులు కోరుతున్నారు.పూర్వ పద్ధతిలో ఉపాధ్యాయులు స్వేచ్ఛగా తమకు తాముగా బోధించే విధానానికి శ్రీకారం చుట్టాలని ఉపాధ్యాయులంతా కోరుతున్నారు....

## ఎమ్మెల్సీ కవిత అరెస్టుకు నిరసనగా ధర్నా రాస్తారోకోమాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)మార్చి 16:** పట్టణ కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు ఆధ్వర్యంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అధ్యక్షతన టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ శ్రీమతి కల్వకుంట్ల కవిత అక్రమ అరెస్టుకు నిరసనగా తొర్రూర్ బస్టాండ్ ఆవరణలో బిఆర్ఎస్ పార్టీ వివిధ మండలాల, గ్రామాల అధ్యక్ష కార్యవర్గ సభ్యులతో పెద్ద ఎత్తున ధర్నా రాస్తారోకో కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ..రాబోయే ఎంపీ ఎలక్షన్లలో బిజెపి అభ్యర్థులను గెలిపించుకొని రాష్ట్రంలో పాగా వేయాలని ఆకాంక్షతో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కవితను అక్రమ అరెస్టు చేసి రాజకీయ లబ్ధి పొందాలని బిజెపి దుశ్చర్యలకు పాల్పడుతున్నదని ఆరోపించారు. అంతేకాకుండా న్యాయబద్ధంగా వ్యవహరిం చాల్సిన దర్యాప్తు సంస్థలను తన స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం సిగ్గుచేటు అన్నారు. బిజెపి కవితను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మంగళపెల్లి శ్రీనివాస్, ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, బిల్లా సుధీర్ రెడ్డి , పెద్దవంగర మండల అధ్యక్షులు ఈదురు ఐలయ్య, కుర్ర శ్రీనివాస్, తూర్పాటి రవి, చాకిలేలా మణిరాజ్, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పసుమర్తి శాంత, కాలు నాయక్, ఎస్.కె మైదిన్,నల్లగీ రామలింగం,రాయపర్తి, పెద్దవంగర,తొర్రూర్ మండలాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హెవెన్లీ విస్డమ్ మినిస్ట్రీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్ల పంపిణీ

**మాడుగులపల్లి (నేటి ఫోకస్ న్యూస్) మార్చి 16 :** మాడుగులపల్లి మరియు వేములపల్లి మండలాల పరిధిలో జడ్.పి. హెచ్.యస్ మాడుగులపల్లి మండలం ఆగా మోత్కూరు, పాములపహాడ్, ఆమనగల్లు, వేములపల్లి మండలం రావులపెంట ఉన్నత పాఠశాలలో హెవెన్లీ విస్డమ్ మినిస్ట్రీస్ కుక్కడం, కల్వల పాలెం మరియు తాళ్ళగడ్డ యూత్ వారి ఆధ్వర్యంలో సంస్థ వ్యవస్థాపకులు హరిబాబు నకిరెకంటి, అలాగే ప్రభువరం చిట్యాల అధ్యక్షతన పదవ తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థి, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పిల్లలను ప్రోత్సహించి, పరీక్షల సమయంలో మెళు కువలు తెలియజేసి ఎగ్జామ్ ప్యాడ్స్ మరియు పరీక్ష సామగ్రి పెన్నులను పల్లవి ఇంజనీరింగ్ యాజమాన్యం, వి. సైదులు సహకారంతో అందజేశారు. ఇట్టి కార్యక్రమములో పెద్దలు సోమేష్, చిట్టి బాబు, సత్యనారాయణ, సైదులు, మాంద్ర యాదగిరి, ఇశ్రాయేలు, బాబు, అశోక్, చిన్న లక్కీ, మహేష్, అరుణ్, ఆదర్శ్, మధు మరియు పాఠశాలల ప్రదానోద్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

